నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిర్మల్

గురువారం 7 డిసెంబర్ 2023 | THURSDAY, DECEMBER 7, 2023 | NIRMAL | పేజీలు PAGES : 8



మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న

## ప్రజల తీర్పును గౌరవిస్తా..

- ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం
- పదేండ్లలో రూ.5250 కోట్లతో అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాత పనులకు కొబ్బరికాయ కొట్టవద్దు
- బీఆర్ఎస్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న

..8లో

● మిగ్‌జాం ముప్పు

# పత్తికి కష్టం.. వరికి నష్టం..

**వర్షానికి రాలుతున్న, నల్లబారుతున్న తెల్ల బంగారం**

- కోత దశలో నేలవాలుతున్న పైరు.. కల్లాల్లో తడిసి ముద్దవుతున్న ధాన్యం..
- మిగ్‌జాం తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి జిల్లాలో అన్నదాతలు ఆగమాగం



దస్తురాబాద్ : నేలకొరిగిన వరి పైరు



మంచిర్యాల జిల్లాలో వర్షానికి తడిసిన చేతికొచ్చిన పత్తి



కెరమెరి : ఈదురు గాలులకు నేల కొరిగిన కంది పంట

.. మధ్యపేజీలో



కెరమెరి : తడిసిపోయి రాలుతున్న దూది

**మిగ్‌జాం సైక్లోన్.. రైతన్నలను** ఆగమాగం చేస్తున్నది. కోతకొచ్చిన వరి పైరు నేలమట్టమైంది.. కల్లాల్లోని వరి ధాన్యం తడిసి ముద్దయింది. పత్తి రాలడంతోపాటు నల్లబారుతోంది. ఈదురుగాలులకు కంది, మిర్చి గింజలు రాలిపోతున్నాయి. పత్తిని ఏరడానికి కూలీలు దొరుకక పోవడంతో రైతన్నలు చాలా అవస్థలు పడుతున్నారు. అధిక కూలి ఇచ్చినా ఏరడానికి ముందుకు రావడం లేదని వాపోతున్నారు. ఆరుగాలం కష్టపడి, రెక్కలు ముక్కలు చేసుకొని పండించిన పంట కండ్ల ముందే పాడవుతుంటే ఏం చేయలేని నిస్సాహాయ స్థితిలో అన్నదాతలు కొట్టుమిట్టాడుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దాదాపు పత్తి 10.09 లక్షల ఎకరాలు, వరి 3.29 లక్షల ఎకరాలు, మరో మూడు నుంచి నాలుగు లక్షల ఎకరాల్లో పప్పు దినుసులు, సోయా, జొన్నలు, ఇతర పంటలు సాగయ్యాయి. ఈ పంటలపై తుఫాన్ ప్రభావం ఉంటుందని వ్యవసాయ రంగ నిపుణులు పేర్కొంటున్నారు. దిగుబడులు తగ్గుతాయని, గిట్టుబాటు ధరరాదని రైతన్నలు దిగాలు చెందుతున్నారు. తుఫాన్ ప్రభావం వల్ల బుధవారం అర్ధరాత్రి భారీ వర్షాలు, ఈదురు గాలులొస్తే రైతన్నలకు కోలుకోలేని దెబ్బ తగులుతోందని వ్యవసాయ రంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. *- మంచిర్యాల, డిసెంబర్ 6(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

### వడ్లు తడిసినయ్..



నెన్నెల, డిసెంబర్ 6: రెండ్రోజులుగా వర్షం పడడంతో వడ్లు తడిసి పోయినయ్. కుప్పలు పోసి ఉంచినం. తడిసిన వడ్లు ఎవరూ తీసుకోమంటున్నరు. ఎండలు కొట్టేవరకు కుప్పలు పోసి ఉంచుడయితది. రాత్రింబవళ్లూ ఇక్కడే ఉండాలె. గీ వర్షాలు గిప్పుడే పడాల్నా. మస్తు ఇబ్బంది పడుతున్నం. వడ్లు తడిసి మొలక వచ్చేటట్లు ఉన్నయ్. ఇంకా పెద్ద వర్షం పడితే మాత్రం పంట చేతికిరాదు. ఇప్పటికే చాలా నష్ట పోయినం. పెట్టిన పెట్టుబడి కూడ వస్తుందో లేదో. తడిసిన వడ్లు ముక్కి పోతయ్. వాసన పడుతయ్. ఇలా జరిగితే ఇక తినడానికి కూడా పనికి రావు. ఆరుగాలం కష్టపడి పంట పండిస్తే ఇలా ఈ వర్షాలు చేతికి రాకుండా చేసినయ్. కొనేవాళ్ల దగ్గరకు పోతే వర్షం పడుతున్నదని అంటున్నరు. ఇంకా ఎన్నిరోజులు ఈ కుప్పల కాడనే ఉండాలో తెలుస్తలేదు. **-ఎడ్ల రాజు, నెన్నెల**

# త్వరలో పంచాయతీ ఎన్నికలు

- ఫిబ్రవరి 1వ తేదీతో ముగియనున్న పదవీకాలం
- సిద్ధంగా ఉండాలని కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశం




**ఉమ్మడి జిల్లాలోని జీపీలు..**

| జిల్లా | గ్రామ పంచాయతీలు |
|---|---|
| మంచిర్యాల | 311 |
| నిర్మల్ | 396 |
| ఆసిఫాబాద్ | 335 |
| ఆదిలాబాద్ | 468 |
| మొత్తం | 1,510 |

**గ్రామ పంచాయతీల** ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తున్నది. పంచాయతీలకు 2019 జనవరిలో ఎన్నికలు నిర్వహించగా.. అప్పుడు ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు మెంబర్ల పదవీకాలం 2024 ఫిబ్రవరి 1తో ముగుస్తున్నది. ఈ మేరకు కలెక్టర్లు సిద్ధంగా ఉండాలని, ఎన్నికల నిర్వహణకు రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బందిని ఎంపిక చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అధికారుల ఎంపిక, శిక్షణకు సంబంధించి సూచనలు చేసింది. 200 మంది ఓటర్లకు ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక పోలింగ్ ఆఫీసర్.. 201 నుంచి 400 ఓట్లు ఉంటే ఒక ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు పోలింగ్ అధికారులు.. ఓటర్ల సంఖ్య 401 నుంచి 650 లోపు ఉంటే ఒక ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు పోలింగ్ అధికారులను నియమించాలని సూచించింది. ప్రతి వార్డుకు తప్పనిసరిగా ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, ఓటర్ల సంఖ్య 650 దాటితే వార్డుకు రెండు పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని పేర్కొంది. ప్రతి జిల్లాలో మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించేందుకు కసరత్తు చేయాలని కలెక్టర్లను ఆదేశించింది. ఈ మేరకు గ్రామాల్లో సర్పంచ్‌లు, వార్డు మెంబర్ల రిజర్వేషన్లు, రెవెన్యూ జీపీలు, వార్డుల్లోని ఓటర్ల వివరాలను అధికారులు ఆన్‌లైన్ చేసే పనిలో నిమగ్నమైనట్లు తెలిసింది. *- మంచిర్యాల, డిసెంబర్ 6(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

# మహోన్నత వ్యక్తి అంబేద్కర్

- ఆయన జీవితం అందరికీ ఆదర్శం
- బాబాసాహెబ్ వర్ధంతి వేడుకల్లో వక్తలు
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు

.. లోపలి పేజీల్లో




ఎదులాపురం : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్, అధికారులు, సంఘం నాయకులు